# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



ప్రజా ముచ్చట తెలుగు దిన పత్రిక

విలేకర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు 99086 89674 లో సంప్రదించగలరు



హైదరాబాద్ | గురువారం,ఏప్రిల్10,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వేల: 1


### గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని

# ముందుకు తీసుకెళతాం




## రాహుల్ గాంధీ మాట ఇస్తే అమలు చేసి తీరుతాం...

అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి బీజేపీని లక్ష్యంగా చేసుకున్నారు. గాడ్సే వారసులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. గాంధీ వారసులకు, గాడ్సే వారసుల మధ్య రాజకీయ పోరాటం కొనసాగుతుందని రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.



అహ్మదాబాద్,ఏప్రిల్9,) తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా కుల గణనతో సహా పలు హామీలు ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారం వాటిని తమ రాష్ట్రంలో అమలు చేసి చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతి ఒడ్డున సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు.రాహుల్ గాంధీ కులగణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు తెలంగాణలో పాదయాత్ర చేసిన సమయంలో చెప్పారని గుర్తు చేస్తూ, వాటిని అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



- అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలి
- బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి
- తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే లక్ష్యం
- మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోద ఎందుకు మౌనం
- గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటం

-తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని

## అతలాకుతలం చేసింది



- పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు...
- కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ

### వర్షాలపై తెలంగాణ ప్రజలకు

## వాతావరణ శాఖ అలర్ట్..



హైదరాబాద్,ఏప్రిల్9,() తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉండటంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉండటంతో ఈ జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

### యావత్ తెలంగాణ ఇప్పుడు

## కేసీఆర్ వైపు చూస్తోంది

- ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందన్న హరీశ్
- తెలంగాణను కేసీఆర్ నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శలు
- మాజీ మంత్రి హరీశ్ రావు



### డిజిటల్ విధానంలో కార్డుల జారీకి

## ప్రభుత్వం కసరత్తు



- అర్హులైన ప్రతీ ఒక్కరికీ కార్డు ఇస్తామని ప్రభుత్వం
- సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రాతిపదిక కావటంతో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు
- అందుతున్న నివేదికల ఆధారంగా కొత్త కార్డులను మంజూరు



### మార్క్ శంకర్‌కు కొనసాగుతున్న

## చికిత్స...

- సింగపూర్ లోని ఆసుపత్రిలో మార్క్ శంకర్‌కు చికిత్స
- నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లిన పవన్
- నేరుగా ఆసుపత్రికి చేరుకుని కుమారుడిని చూసిన డిప్యూటీ సీఎం
- అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడిన జనసేనాని

ఏప్రిల్9,() సింగపూర్‌లోని ఓ పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం సింగపూర్ లోని ఆసుపత్రిలో మార్క్ శంకర్ కు చికిత్స కొనసాగుతోంది. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లిన పవన్ కల్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. తన కుమారుడు మార్క్ శంకర్‌ను చూశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడంతో మార్క్ శంకర్ కు అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. పవన్ అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడారు. మార్క్ కోలుకొంటున్నాడని

### హైదరాబాద్, అమరావతి మధ్య

## గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే



- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం

హైదరాబాద్,ఏప్రిల్9,() కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

### ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు

## క్యాట్‌లో ఊరట..

- విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ
- క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్
- మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు



# నిరుద్యోగులకు అండగా.. రాజీవ్ యువ వికాసం

**- ఆఫ్ లైన్ లో కూడా దరఖాస్తులకు అవకాశం**
**- ఎంపీడీవో కార్యాలయాల్లోనూ స్వీకరణ**
**- ఈనెల 14 వరకు దరఖాస్తులకు అవకాశం**




ప్రజా ముచ్చట/పెన్ పహాడ్, ఏప్రిల్ 09రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సహాయం పొందేందుకు ఈనెల 14 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించిన ప్రభుత్వం ఇకనుంచి మీసేవ కేంద్రాల్లోనే కాకుండా ఆఫ్ లైన్ లో ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా నేరుగా దరఖాస్తులు ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. ఆయా కార్యాలయాల్లో దరఖాస్తులను అందుబాటులో ఉంచడమే కాకుండా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించింది ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందేందుకు ఈనెల 5 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అయితే మధ్యలో సెలవులు రావడం, మీసేవ కేంద్రాల్లో సర్వర్ డౌన్ కావడం వంటి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారు. పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఈనెల 14 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు పెంచడమే కాకుండా ఆఫ్ లైన్ లో ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు ఏర్పాటు చేసింది. ఇందుకోసం ఆఫ్ లైన్ దరఖాస్తులను రూపొందించిన ప్రభుత్వం 27 కాలమ్స్ లో దరఖాస్తుదారులు వివరాలను నమోదు చేయాలని సూచించింది. ఆధార్ కార్డ్, ఆహార భద్రతా కార్డు, లేదా ఆధార్ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులైతే సదరం ధ్రువ ప త్రాన్ని జతపరచాలని ప్రభుత్వం సూచించింది. ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులు అన్నిటిని పరిశీలించి వాటిని ఆన్ లైన్ లో నమోదు చేస్తారు.

### 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం...

రాజు యువ వికాసం పథకం క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం పొందవచ్చు ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించేందుకు వివిధ రకాల యూనిట్లు నెలకొల్పేందుకు ఈ ఆర్థిక సహాయం అందిస్తారు. ఇప్పటివరకు మండలంలో ఈ పథకం కింద అన్ని రకాల కేటగిరీల లో సుమారు 500లకు పైగా దరఖాస్తులు వచ్చాయని సమాచారం. ఆఫ్ లైన్ దరఖాస్తు ఫారాలను సంబంధిత కార్యాలయాలకు కూడా వెళ్లాల్సిన అవసరం లేకుండానే వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని నిర్ణీత ఫారాన్ని పూరించిన తర్వాత అడిగిన సర్టిఫికెట్లను జతపరిచి ఆయా కార్యాలయాలలో అందజేస్తే సరిపోతుంది. %స్త్రశీఖంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లోకి వెళ్లి అప్లికేషన్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు.

### దరఖాస్తుల స్వీకరణ, వడపోతకు...

దరఖాస్తుల స్వీకరణ, వడపోత తదితరాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తారు. అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఏ పి డి, ఎస్సీ, ఎస్టీ , బి సి శాఖల వారీగా జిల్లా సంక్షేమ అధికారులు తదితరులు సభ్యులుగా ఉన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక మొదట ఎంపీడీవో స్థాయిలో స్క్రూట్నీ చేసి కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన వారి తుది జాబితా రూపొందిస్తారు. అనంతరం ప్రభుత్వానికి నివేదించి ఆమోదం పొందిన తర్వాత చివరగా జూన్ 2 నుంచి 9 వరకు రుణ మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారు. వీటి ఆధారంగా బ్యాంకులు లింకేజీ ద్వారా రుణాలు అందజేస్తారు.

### రేషన్ కార్డుతో లింకు..

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో ముడి పెట్టడంతో కార్డులు లేని వారికి శాపంగా మారింది. గత ప్రభుత్వం చివరగా 2021లో కొంతమందికి మాత్రమే రేషన్ కార్డులు జారీ చేశారు క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కార్డులు జారీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో గ్యారంటీ పథకాల కోసం రేషన్ కార్డు లేని వారి నుంచి సైతం దరఖాస్తులు తీసుకున్నారు కానీ ఇప్పటివరకు కార్డును జారీ చేయలేదు. ఈ ఏడాది జనవరి 26న పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కార్డులు జారీ చేసింది. గ్రామ సభల్లో కొత్తగా మరిన్ని దరఖాస్తులు స్వీకరించారు. మీసేవ కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులు తీసుకుంటున్నారు కానీ కొత్త కార్డులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుందని నిరుద్యోగులు వాపోతున్నారు.

### అర్హతలు.. ధ్రువపత్రాలు..

గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు వార్షిక ఆదాయం 1,50,000 వేల రూపాయల లోపు ఉండాలని ప్రభుత్వం పరిమితి విధించింది. రేషన్ కార్డు ఆహార భద్రత కార్డు ఉన్నవారు ఆదాయ ధ్రువపత్రం సమర్పించాల్సిన అవసరం లేదని రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేని వారు మాత్రమే ఆదాయ ధ్రువపత్రంలు సమర్పించాల్సి ఉంటుందని ప్రభుత్వం తేల్చి చెప్పింది. వ్యవసాయ విభాగంలోని దరఖాస్తుదారులు 21 నుంచి 60 ఏళ్లలోపు, చిరు వ్యాపారాల కోసం 21 నుంచి 55 ఏళ్లలోపు వారు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు తో పాటు ఆధార్ ,రేషన్ కార్డు ,కులం, బ్యాంక్ ఖాతా పుస్తకం సమర్పించాల్సి ఉంటుంది. 2016 నుంచి మీసేవ కేంద్రాల ద్వారా జారీ అయిన కుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది . రుణాల మంజూరులో ఒంటరి మహిళలు, వితంతువులకు 25 శాతం, దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కింద ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఆన్ లైన్ ఆఫ్ లైన్ లో నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు సమర్పించే అవకాశం కల్పించారు ఎలాంటి జాప్యాన్ని లేకుండా దరఖాస్తుదారులకు వెంటనే ఆదాయ కుల ద్రవ్య పత్రాలు జారీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు

### 75 రకాల చిరు వ్యాపారాలు...

నిరుద్యోగులు ఉపాధి పొందెందుకు మొత్తం 75 రకాల చిరు వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ 4 రకాల రాయితీ రుణాలు ప్రతిపాదించింది. ఇందులో 50 వేల రుణం పై 100% రాయితీ లక్ష రూపాయల రుణం పై 90 శాతం రాయితీ, 2 లక్షల రుణం పై 80 శాతం రాయితీ, 4 లక్షల రుణం పై 70 శాతం రాయితీ ఖరారు చేసింది. సబ్సిడీ పోను మిగతా సొమ్మును లబ్ధిదారులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది..వీటిలో వ్యవసాయ రుణాల కింద 17 అంశాలు వ్యవసాయేతర రుణాలు అంటే చిరు వ్యాపారాల కింద 58 అంశాలకు దరఖాస్తు చేసుకునే ప్రాధాన్యం కల్పించింది. రేషన్ కార్డు ఆధారంగా ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



**- డిసిఒ పద్మ**

ప్రజా ముచ్చట/పెన్ పహాడ్, ఏప్రిల్ 09రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని జిల్లా కో ఆపరేటివ్ అధికారిణి ఎస్. పద్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం (నారాయణ గూడెం) గ్రామం లో పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఇంచార్జ్ తహసిల్దార్ లాలూ నాయక్, చైర్మన్ నాతాల జానకిరామ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దలాలకు విక్రయించుకొని మోసపోకుండా ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు 17శాతం తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టి పెళ్లలు లేకుండా నాణ్యతతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలని, అదేవిధంగా తూర్పార పట్టడం వల్ల ధాన్యం శు భ్రంగా ఉంటుందన్నారు. అలాంటి ధాన్యానికి ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుంది తెలిపారు. ధాన్యాన్ని తరలించిన రైతులు విధిగా వారి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్ జిరాక్స్ లు నిర్వాహకులకు అందించాలని కాంటావేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ కాగానే 48 గంటల్లో రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చెయటం జరుగుతుంది అన్నారు. రైతులు నిర్వాహకులకు సహకరించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, సీఏఓ ఆలకుంట్ల సైదులు, ఏఈఓ శ్రావణి, డైరెక్టర్లు బజార్, శ్రీనివాస్, సైదులు, రాంరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జాన్ మియా, నాయకులు గజ్జెల సైదిరెడ్డి, మల్లారెడ్డి, ధర్మారెడ్డి, సిబ్బంది లక్ష్మారెడ్డి, వీరారెడ్డి, సతీష్, రైతులు హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి...

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణలి**




పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, ఏప్రిల్ 09:కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై పెంచిన రూ.50 లని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర తో ప్రస్తుతం ఉన్న రూ. 872 నుండి రూ. 922 లకు పెరిగింది. ఈ పెంపుదల మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరలను తమ ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు ఈ ధరల మీద ధరల పెంపుదల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు ప్రజల, కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# వేతన ఒప్పంద చర్చలు సఫలం...





హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:హుజూర్ నగర్ , పార్ బాయిల్డ్ రైస్ మిల్, యజమానులకి , కార్మికులకు ( డ్రైవర్స్) మధ్య కొన్ని రోజులుగా వేతన ఒప్పంద చర్చల కొరకు ఏర్పడిన ప్రతిస్తంభన బుధవారం పరిష్కారమైనది, రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పంద, చర్చలు అనేకమార్లు వాయిదా పడుతూ వస్తున్నాయి, నవంబర్ నెల నుండి కొత్త వేతన ఒప్పందం జరగవలసి ఉండగా, కొన్ని అని కారణాలవల్ల వాయిదా పడుతూ స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో, యజమానులు , కార్మిక ప్రతినిధులు సుదీర్ఘ చర్చలు చేసి ఒక కొలిక్కి తీసుకురావడం జరిగినది, రూ.2550, గత వేతనము పై పెంచగా, ఇతర ఆలయన్స్ లు కూడా, పరిష్కారమైనాయి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ , రైస్ మిల్లర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యంపటి మధు , స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావు, కోటేశ్వరరావు, వెంకటనారాయణ ఓరుగంటి నాగేశ్వరరావు, మరియు యూనియన్ ప్రతినిధులు, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు, సి ఐ టి యు, టి ఎన్ టి యు సి, ప్రతినిధులు బెల్లంకొండ గురవయ్య, శీలం శ్రీను. పచ్చిపాల ఉపేందర్. శీతల రోషపతి. సలిగంటి జానయ్య, చిట్యాల అమర్నాథ్ రెడ్డి,, సల్వాది సైదులు, హుస్సేన్ సోమయ్య,పర్వతాలు గుండెబోయిన వెంకన్న, తిరపయ్య రెడిఢీ వెంకన్న, మేకపోతుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు,

# రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



పాలకవీడు ప్రజాముచ్చట: పాలకవీడు మండలంలోని, శూన్యపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను తహసీల్దార్ పోతే కమలాకర్ ఎంపీడీవో లక్ష్మి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ చేసిందన్నారు. పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శూన్యపహాడ్ గ్రామకాంగ్రెస్ పార్టీ5అధ్యక్షులు కేశ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ నిమానాయక్ నాయకులు ఉద్యా నాయక్,నరినాయక్, సీసీ మీసాల ఎల్లయ్య, కార్యదర్శి నరేందర్,ముఖ్య కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అసలైన మానవతావాది చంద్ర రాజేశ్వరరావు



హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:దేశంలో అసలైన మానవతావాది కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థమైన రాజకీయాలకు నిలువెత్తు కొలమానం కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అన్నారు. ఎటువంటి సౌకర్యాలు విలాసాలు అనుభవించకుండా హరిజన గిరిజన మైనారిటీ వర్గాల రక్షణ ధ్యేయంగా ఆయన పని చేశారన్నారు. నిజమైన దేశభక్తులు ఎవరంటే వారు మొదటి తరం కమ్యూనిస్టులేనని వారిలో అగ్రగన్యుడు చంద్ర రాజేశ్వరరావు అన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ యువత అతనిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమ గాని కృష్ణ, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల శ్రీను, యల్లావుల ఉమా, కుడితొట్టి స్వామి, గాంధీ, బత్తిని ప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించిన...మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్..



హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్నస్పీ క్యాంపు ప్రభుత్వం పాఠశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్న హుజూర్ నగర్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీని బుధవారం మాజీ.మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో శ్రీనివాస్ గౌడ్ క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెంపొందుతాయని , ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి ఉపేందర్ యాదవ్,గంజి శివ కుమార్,షేక్ ముస్తఫా,అనీఫ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదల గోస పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం



హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:పేదల గోస పట్టించుకోని ప్రభుత్వం గా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లో వంట గ్యాస్, పెట్రో ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పరిస్థితి దేశంలో రోజురోజుకు దిగజారుతున్న తరుణంలో వంట గ్యాస్ పెట్రో ధరలు పెంచడం వలన వారు కనీసం జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు సబ్సిడీలు ఇస్తున్న ప్రభుత్వం పేదలకు ధరలు పెంచుతూ మొండి చేయి చూపటం ఏమిటి అని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన వంట గ్యాస్, పెట్రో ధరలను తగ్గించి నిత్యవసరాలను పేదలు కొనుగోలు చేసే ధరలలో ఉంచే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమ గాని కృష్ణ, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల శ్రీను, యల్లావుల ఉమా, కుడితొట్టి స్వామి, గాంధీ, బత్తిని ప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్





హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభించారు.స్థానిక మార్కెట్ యార్డ్ నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్,డిప్యూటీ తహశీల్దారు ఎమ్మార్వో చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేందర్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులు తమ యొక్క ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం 17 మించకుండా వడ్లను తూర్పార పట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం వారు ప్రకటించినటువంటి మద్దతు ధరను పొందగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఇందిరాల లక్ష్మీ, దేవారం మల్లీశ్వరి, గోసుల శ్రీను , జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, కందుల పద్మ , భూక్య లచ్చిరాం నాయక్, మరియు మాజి మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య , జక్కుల మల్లయ్య , మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ్య మరియు స్థానిక రైతులు సోదరులు పాల్గొన్నారు

# భవిష్యత్ పోరాటానికి సన్నద్ధంగా...



అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న లక్నోలో ఏర్పడింది. అప్పటికే వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్న రైతు సంఘాల నాయకులందరూ దానికి హాజరయ్యారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్ట్ పార్టీలకు చెందిన రైతు నాయకులు అందరూ హాజరయ్యారు. ఆ సమావేశంలో మూడు కర్తవ్యాలు రూపొందించారు. 1. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం, 2. జమిందారీ విధానం రద్దు కోసం పోరాటం, 3. ఆర్థిక, సాంఘిక దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం. స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షుడిగా, ఎన్.జి.రంగా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఎ.ఐ.కె.ఎస్ పతాకంగా ఎర్రజెండాను ఎంపిక చేసుకున్నారు.ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో దేశం నలుమూలలా రైతాంగం పెద్ద ఎత్తున స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నది. అప్పటివరకు పట్టణాలకు, విద్యావంతులకు పరిమితమైన స్వాతంత్ర్య ఉద్యమం గ్రామీణ ప్రాంతాలలో విస్తరించి సకల ప్రజా ఉద్యమంగా మారింది. మరోవైపు జమీందారుల, వారి తాబేదారుల నిరంకుశాలకు, ఆర్థిక, సాంఘిక దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమయ్యాయి. కేరళలో పున్నప్ర-వాయలార్, బెంగాల్‌లో తెబాగా, మహారాష్ట్రలో వర్లి ఆదివాసి, అస్సాంలో సుర్మావాలీ, త్రిపురలో ఆదివాసి పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలను అణచడానికి సాయుధ బలగాలను ప్రయోగించగా రైతాంగం చెదరకుండా, బెదరకుండా ప్రాణ త్యాగాలతో పోరాడి హక్కులను సాధించుకున్నారు.ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో ఆంధ్ర రాష్ట్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుండి తడ వరకు చారిత్రాత్మకమైన 'రైతు రక్షణ యాత్ర' జరిగింది. 1512 మైళ్ళు కాలినడకన గ్రామాలు పర్యటిస్తూ జమిందారులు, వారి తాబేదారుల దోపిడీలను దౌర్జన్యాలను వెలికి తీస్తూ రైతాంగాన్ని చైతన్య పరుస్తూ యాత్ర సాగింది. యాత్ర ముగింపుగా దళం సేకరించిన వివరాలతో, మహాజర్లతో మద్రాసు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. అనంతరం 'ఎస్టేట్ ల్యాండ్ యాక్ట్ చట్టం' వచ్చింది.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాపితంగా జమిందారుల దౌర్జన్యాలకు, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు విజృంభించాయి. మునగాల, చల్లపల్లి, మందస పోరాటాలలో ఎందరో రైతులు, మహిళల ప్రాణ బలిదానం జరిగింది. అంతిమంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగింది. ఈ పోరాటాల ఫలితం స్వాతంత్ర్యం అనంతరం జమిందారీ విధానం రద్దుకు దారితీసింది. ఈనాముల రద్దు చట్టం, కౌలుదారీ చట్టాలు, భూసంస్కరణల చట్టాలు వచ్చాయి.స్వాతంత్ర్యానంతరం అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం, పంటల మద్దతు ధరల చట్టం కోసం, ఆహార భద్రత చట్టం కోసం పోరాటాలు సాగాయి. రైతుల వద్ద పంటలు సేకరించే మార్కెట్ల చట్టాలు వచ్చాయి. పంజాబ్‌లో భాక్రానంగల్ ప్రాజెక్టు కోసం, ఆంధ్రాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం, రాయలసీమ కరువు సమస్యల పైన పలు పోరాటాలు సాగాయి. బంజరు భూముల ఉద్యమాలు జరిగాయి. ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు సాగాయి. ఈ కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు వారి వారి స్వతంత్ర సంఘాలు స్థాపించుకున్నాయి. ఎ.ఐ.కె.ఎస్ తన ప్రస్థానాన్ని ముందుకు కొనసాగించింది.1991 దశకంలో వచ్చిన సరళీకరణ విధానాలు వ్యవసాయ రంగాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎ.ఐ.కె.ఎస్ ఒంటరిగా సరళీకరణ విధానాలను, డంకెల్ డ్రాఫ్ట్‌ను ప్రతిఘటించింది. సరళీకరణ విధానాలు ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుల ఆత్మహత్యలు ప్రారంభమైనాయి. పాలక వర్గాలు రైతుల ఆత్మహత్యలను వక్రీకరించే ప్రయత్నం చేయగా, కిడ్నీలు అమ్ముకుంటున్న రైతుల దుస్థితిని ఎ.పి రైతు సంఘం వెలికి తీసింది. జస్టిస్ పి.ఎ. చౌదరి నాయకత్వాన ఏర్పడిన కమిషన్ అనేక విషయాలను బహిర్గతం చేయడంతో తప్పని స్థితిలో ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను గుర్తించిరది. క్రమంగా అన్ని సంఘాలు వివిధ రూపాలలో పోరాటాలు ప్రారంభించాయి. అనంతరం డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ ఏర్పరిచింది. స్వామినాథన్ కమిషన్ కూలంకుషంగా పరిశీలించి నేటి వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారాలు సూచించారు. అందులో ప్రధానమైనది సి2 ప్లస్ 50 పంటల మద్దతు ధరల పథకం, పాలక పార్టీలు అమలుకు పూనుకోలేదు. 2013 భూసేకరణ పునరావాస చట్టం వచ్చింది.అఖిల భారత కిసాన్ సభ సి2 ప్లస్ 50 చట్టం కోసం, రుణ విముక్తి కోసం అనేక రైతు సంఘాలను కలుపుకొని ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పరిచింది. ఆ కమిటీలో 240 సంఘాలు చేరాయి. సి2 ప్లస్ 50 అమలు కోసం, రైతు రుణ విమోచన చట్టం కోసం పోరాటం ప్రారంభించాయి. సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా వ్యవహరించింది. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీల హస్తగతం చేయడానికిగాను అప్రజాస్వామికంగా మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చింది.

# గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతాం



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ల గడ్డపైన, సబర్మతీ నది ఒడ్డున రెండు రోజులుగా మనం మేధో మదన (చింతన్ బైఠక్) సదస్సు జరుపుకుంటున్నామన్నారు.అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోడీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యామన్నారు రేవంత్ గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నామని తెలిపారు.గాడ్సే ఆలోచన విధానాన్ని దేశంలో వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోడీ మణిపూర్ మంటలు రాజేశారు. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోడీ చేశారని విమర్శించారు.రాహుల్ హామీలను నిలబెట్టుకున్నాం మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారని రేవంత్ తెలిపారు.రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ తెలిపారు. మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం. కుల గణనపై రాహుల్ గాంధీ లోక్సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు లోక్సభలో మోదీ మైక్ ఇవ్వ లేదని రేవంత్ అన్నారుప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది. ఈ లెక్కన 20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి...ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు. దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్.గాంధీ వారసులు... గాడ్సే వారసులను ఓడించాలి.గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉందని సీఎం రేవంత్ చెప్పారు.మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్ తో మాకు హృదయపూర్వకమైన బంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం వల్లభాయ్ పటేల్ ఇచ్చారు. తెలంగాణను మాకు సోనియా గాంధీ అందించింది. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒక్కటే చెబుతున్నా సోనియా గాంధీ నాయకత్వంలో మేం బీజేపీని తెలంగాణాలో అడుగుపెట్టనివ్వం. బీజేపీని అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు అని రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.గాంధీ మీద బ్రిటీష్ వాళ్లు ఎప్పుడూ లాఠీ ప్రయోగం చేయలేదు గాంధీజీ బ్రిటిష్ పాలనకు మతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30. ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు. కానీ, బ్రిటిష్ వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు. బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు. బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లు రాహుల్ గాంధీ. నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలి అని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ పిలుపునిచచారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి. తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేదుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళు తున్నాం. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని నా విజ్ఞప్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇది ఇలావుండగా, బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపినా ఆ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుందని రాహుల్ కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపిందన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తామన్నారు. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారని తెలిపారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదని, వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరమని రాహుల్ చెప్పుకొచ్చారు.

# భావ ప్రకటన స్వేచ్ఛకు ద్వారాలు తెరిచిన 'సుప్రీం'

నిజానికి భారత అత్యున్నత న్యాయస్థానం భావ ప్రకటన స్వేచ్ఛకు ద్వారాలు తెరవడంపై సర్వత్రా హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఒక్కసారిగా భారతీయ పౌర సమాజం ఊపిరి పీల్చుకుంది. ఈ క్రమంలో పౌరుల భావప్రకటన స్వేచ్ఛ అత్యంత కీలకమైనదని, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నాగరిక సమాజంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల తేల్చిచెప్పింది. 'ఆ అభిప్రాయాలతో లేదా ఆలోచనలతో విభేదించవచ్చు. ఆ అభిప్రాయాలకు భిన్నంగా మరో అభిప్రాయాన్ని ప్రకటించటం ద్వారా దాన్ని ఎదుర్కొనాలి తప్ప అణచివేస్తామనడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమే అవుతుంది' అని తెలియజేసింది. ఇన్‌స్టాలో, ఎక్స్‌లో గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి పెట్టిన కవిత వల్ల సమాజంలో విద్వేషాలు రగులుతాయని ఆరోపిస్తూ అక్కడి పోలీసులు కేసు పెట్టారు. దీన్ని తప్పుబడుతూ, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఈ తీర్పు అనేక విధాల ఎన్నదగినది. రాజ్యాంగ విలువల పట్లా, పౌరుల హక్కుల పట్లా వీసమెత్తు గౌరవం లేని అనైతిక పాలకులు ఇష్టారాజ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టడం ఈమధ్య బాగా ముదిరింది. నిజానికి గుజరాత్ పోలీసులకు అభ్యంతరకరంగా కనిపించిన ఈ కవితలో దేశ ద్రోహానికి సంబంధించిన అంశాలు ఏమీ లేవు. అది ఒక విశ్వజనీనమైన భావనే. ఆ కవితను ఒకసారి మనం చూస్తే 'ఓ రక్త పిపాసులారా వినండి%ొ%' అంటూ మొదలయ్యే ఆ కవితలో అలాంటి వారికి ప్రేమను పంచుతామన్న సందేశమే ఉంటుంది. అన్యాయానికి ఒడిగట్టినా దాన్ని న్యాయంతోనే ఎదుర్కొంటాం అంటుంది. ఇందులో పోలీసులకు ఏది అభ్యంతరమనిపించిందో గానీ వెనకా ముందూ చూడకుండా కేసు పెట్టారు. విచారణ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం తరపున వాధించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 'ఒక్కొక్కరు దీన్ని ఒక్కోవిధంగా విశ్లేషించుకుంటారు' అని పోలీసులను సమర్థిస్తుండగా సృజనాత్మకతను గౌరవించే సంస్కృతి లేకపోవటాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది.నిజానికి భావ ప్రకటన స్వేచ్ఛ మీద భారత రాజ్యాంగం ఏమంటుందో చూద్దాం. అధికరణం 19:భావ ప్రకటనా స్వేచ్ఛ మొదలైనవి: 1) పౌరులందరూ ఈ క్రింద ఉదహరింపబడిన హక్కులను కలిగి ఉంటారు: ఎ)భావ ప్రకటనా స్వేచ్ఛ, బి) ఆయుధములు లేకుండా శాంతియుతముగా సమావేశము జరుపుకొను స్వేచ్ఛ, సి) అసోసియేషన్లు లేక యూనియన్లు లేక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొను హక్కు (97వ రాజ్యాంగ సవరణద్వారా 'సహకార సంఘాలు' అనే పదం చేర్చబడింది. 13-2-2012), డి) భారతదేశమంతా స్వేచ్ఛగా సంచరించే హక్కు, ఇ) భారత భూభాగంలో ఏ ప్రాంతంలో అయినా నివసించే హక్కు, ఎఫ్) (ఆస్తి హక్కుకు సంబంధించిన ఈ క్లాజు 1978లో, 44వ రాజ్యాంగ సవరణ సందర్భంగా తొలగించబడినది), జి) ఏవిధమైన వృత్తినైనా, వ్యాపారాన్ని అయినా చేసుకునే హక్కు. 2) క్లాజు (1)లోని సబ్ క్లాజు (ఎ)లో ఏమి చెప్పబడినప్పటికి, భారతదేశ సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణ దృష్ట్యాగాని లేక దేశ భద్రత దష్ట్యాగాని లేక విదేశాలతో సంబంధాల దృష్ట్యాగాని లేక శాంతి భద్రతలు, నైతిక విలువలు, సభ్యత, కోర్టు ధిక్కారం, పరువు నష్టం, నేరములు చేయుటకు ప్రోత్సహించుట మొదలైన వాటిని నియంత్రించే లక్ష్యంతోగాని, క్లాజు (ఎ)లో ఉదహరింపబడింది.భావ ప్రకటన స్వేచ్ఛ చట్టాన్ని ఫ్రెంచ్ రెవల్యూషన్ స్ఫూర్తితో అంబేద్కర్ తీసుకొచ్చారు. ఆయన తన జీవితం మొత్తం భావ ప్రకటన స్వేచ్ఛ కోసమే పోరాడారు. కార్ల్‌మార్క్స్, బెట్రాండ్ రసెల్ వంటి మేధావులంతా భావప్రకటన స్వేచ్ఛ కోసం పోరాడినవారే. నిజానికి భారత రాజ్యాంగం శాంతియుతంగా సభలు, సమావేశాలు పెట్టుకునే హక్కును కూడా ప్రభుత్వాలు నిరోధించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కవిత్వం, ఉపన్యాసం, రచన, విశ్లేషణ, జీవించే హక్కు ఇవన్నీ ప్రపంచ జీవన వ్యవస్థల విస్తృతికి ఉపకరిస్తాయి. భావ ప్రకటన స్వేచ్ఛతో అధికరణం (29) సాంస్కృతిక విద్యా హక్కులు కూడా ముడిపడి ఉన్నాయి. ఇటీవల సాంస్కృతిక విప్లవానికి అవరోధం కలిగించే అనేక పోకడలు దేశంలో కన్పిస్తున్నాయి. మొత్తం లౌకికవాదం ప్రజాస్వామ్యవాదం, సామ్యవాదం, భావప్రకటన స్వేచ్ఛ మీద ఆధారపడి ఉన్నాయి. మొత్తం భారత రాజ్యాంగమే భావ ప్రకటన స్వేచ్ఛ మీద ఆధారపడి ఉంది. దేశంలో భారత రాజ్యాంగం ప్రతిఫలించాలంటే భావ ప్రకటన స్వేచ్ఛ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.